20 ఏండ్లుగా జరుగని అభివృద్ధిని ఐదేండ్లలో చేశా

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- నల్లగొండ ఎన్‌జీ కళాశాల, హైదరాబాద్ రోడ్డులో ప్రచారం

నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో కరపత్రం అందజేసి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 19: నల్లగొండ నియోజకవర్గంలో 20 ఏండ్లుగా జరుగని అభివృద్ధిని ఐదేండ్లలో చేసి చూపించానని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఎన్‌జీ కళాశాలల మైదానం, హైదరాబాద్ రోడ్డు దుకాణాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్‌జీ కళాశాలలో వాకర్స్‌ను కలిసి అభివృద్ధి ఓటు అభ్యర్థించారు. వాకర్స్‌కు ఆయనకు స్వాగతం పలికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. నల్లగొండ అభివృద్ధి కొనసాగడానికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ బూటకపు మాటలను నమ్మొద్ద అని అన్నారు. సీఎం కేసీఆర్‌తో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. నల్లగొండలో మరోసారి ఎగురేది గులాబీ జెండే అన్నారు. ప్రచారంలో కళాశాలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి రఘుపతి, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, జమాల్‌ఖాద్రి, జేఏసీ చైర్మన్ జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

21, 22 తేదీల్లో పీఓ, ఏపీఓలకు శిక్షణ

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

నకిరేకల్, నవంబర్ 19 : ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 21,22 తేదీల్లో శిక్షణ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు. నకిరేకల్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఏర్పాట్లను నకిరేకల్ ఆర్‌ఓ హేమంత్ కేశవ్ పాటిల్‌తో చర్చించారు. ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు సెషన్ వారీగా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణకు హాజరుకాని వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి గుగులోతు ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

నకిరేకల్‌లో ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ కర్ణన్

బీఎస్పీ రాష్ట్ర నాయకుడు పెండెం ధనుంజయనేతకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మునుగోడుకు కోమటిరెడ్డి చేసిందేమీ లేదు

- బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల
- బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు

చండూరు, నవంబర్19 : బీఎస్పీ రాష్ట్ర నాయకుడు పెండెం ధనుంజయ నాయకత్వంలో ఆదివారం చండూరులోఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వందలాది మంది బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం అభినందనీయమన్నారు. బీ-ఫామ్ తెచ్చుకున్న అభ్యర్థులను పోటీ నుంచి తప్పించడం ఏమి నైతికత అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బహుజనులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రోజుకో మాట, పూటకో పార్టీ మార్చే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ.. డబ్బుతో ఏదైనా చేయవచ్చనే అహంకారంతో ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్‌ను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారిని కొనుగోలు చేసి దళితుల ఆత్మగౌరవాన్ని మంటగలిపిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా పని చేస్తామని స్పష్టం చేశారు. చేరిన వారిలో బీఎస్పీ నాయకులు పృథ్వీరాజ్, హరీశ్, సురేశ్, నారపాక సైదులు, ఏలే చంద్రశేఖర్, గాదెపాక లింగయ్య, అద్దుల యాదయ్య, శివ, లక్ష్మణ్, రమేశ్, జనార్దన్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో చండూరు జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, ఎంపీపీ పల్లె కల్యాణిరవికుమార్‌గౌడ్, భీమగాని మహేశ్‌గౌడ్, బొమ్మరబోయిన వెంకన్న, కోడి వెంకన్న, దశరథ పాల్గొన్నారు.

నేడు జిల్లాకు గులాబీ దళపతి

- నకిరేకల్, నల్లగొండలో ప్రజా ఆశీర్వాద సభలు
- సీఎం కేసీఆర్ రాకకు సర్వం సిద్ధం..
- భారీగా తరలొచ్చేందుకు జనం సన్నద్ధం
- రేపు సూర్యాపేటకు సీఎం కేసీఆర్

నల్లగొండ ప్రతినిధి, నవంబర్19(నమస్తే తెలంగాణ) : నల్లగొండ జిల్లాలో సోమవారం మధ్యాహ్నం జరుగనున్న బహిరంగసభల్లో సీఎం కేసీఆర్ పాల్గొననున్నారు. ముందుగా మానకొండూరు, స్టేషన్ ఘనపూర్ మీటింగ్స్‌లో పాల్గొన్న అనంతరం కేసీఆర్ హెలికాప్టర్‌లో జిల్లాకు రానున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి నేరుగా నకిరేకల్‌కు చేరుకుంటారు. నకిరేకల్ మూసీ రోడ్డులో ఏఎమ్మార్పీ కాల్వ పక్కనే విశాలమైన ప్రదేశంలో ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, రాష్ట్ర గొర్రెల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత చెరుకు సుధాకర్ పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం పలుమార్లు సభాస్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లపై సమీక్షించారు. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. పార్కింగ్ స్థలాలు, గ్యాలరీలు, సభావేదిక నిర్మాణంతో ఏర్పాట్లను పూర్తి చేశారు. సభకు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు సిద్ధమయ్యారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. అభివృద్ధి ప్రదాతకు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమానం చాటుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు.

నల్లగొండలో మర్రిగూడ బైపాస్‌లో..

నల్లగొండ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద బహిరంగసభకు పట్టణంలోని మర్రిగూడ బైపాస్ రోడ్డులో ఏర్పాట్లు చేశారు. సీఎం కేసీఆర్ హెలికాప్టర్‌లో సాయంత్రం 4 గంటలకు నకిరేకల్ నుంచి నల్లగొండకు చేరుకుంటారు. పక్కనే కొద్దీ దూరంలోనే హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. సీఎం రాక కోసం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, చాడ కిషన్‌రెడ్డి, చకిలం అనిల్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పరిశీలించారు. సభా స్థలానికి నలువైపులా కొద్దీ దూరంలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. అక్కడే తమ వాహనాలను పార్క్ చేసి కాలినడకన సభా ప్రాంగణానికి ప్రజలు చేరుకోవాల్సి ఉం టుంది. సభా ప్రాంగణంలోనూ మంచినీరు, మజ్జిగ లాంటివి అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నారు. వీఐపీలు, మీడియా, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు ఇలా వేర్వేరుగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వెల్లడించారు.

నల్లగొండలో సిద్ధమైన సభా ప్రాంగణం

రేపు సూర్యాపేటలో..

ఉమ్మడి జిల్లాలో చిట్టచివరి ఎన్నికల సభ సూర్యాపేటలో మంగళవారం జరుగనుంది. సాయంత్రం 4 గంటలకు సీఎం కేసీఆర్ సూర్యాపేటలో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. ఇందుకు మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. సూర్యాపేట సభతో ఉమ్మడి జిల్లాలో 12కు 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేసీఆర్ ప్రచారం పూర్తైనట్లే. ఇక ఇప్పటివరకు జరిగిన అన్ని సభకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆయా నియోజకవర్గాల్లో ఊహించిన దాని కంటే రెట్టింపు సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు, వివిధ పథకాల లబ్ధిదారులు, సామాన్య ప్రజలు సభలకు వచ్చి కేసీఆర్ ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకిస్తున్నారు. అన్ని చోట్ల కేసీఆర్ ప్రసంగాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. కేసీఆర్ సభలకు వస్తున్న స్పందనను చూస్తుంటే ఉమ్మడి జిల్లాలో మరోసారి గులాబీ జెండాకు ఎదురుండదన్న చర్చ జోరుగా సాగుతున్నది.

FORMAT C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and address of Candidate : **Prabhakar Reddy Koosukuntla H.No:10-9, Lingavarigudem, Majira-sarvel, Sarvel, Narayanpur (Mdl.), Yadadri Bhuvangiri Dist-508253**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY-2023**

Name of Constituency : **93-MUNUGODE ASSEMBLY CONSTITUENCY**

1. PRABHAKAR REDDY KOOSUKUNTLA a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Cases(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Spl.Magistrate, Hayathnagar, Hayathnagar, Ranga Reddy District	FIR No:534/11, Police Station Hayathnagar CC no. 110/2015	Pending	U/s. 341, 427 and 188 IPC Allegations of Wrongful Confinement, Trespass and disobedience of an order duly promulgated by a public servant during Telangana Agitation

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of the Court	Case No and dated	Name of Court & date(s) of Order(s)	Description of Offence(s) & Punishment Imposed
1	XIV Metropolitan Magistrate, Cyberabad	CCNo:1941/2009 Cheque Dishonoured	18.09.2012	Simple imprisonment for one month. Appeal has been CRL RP No:100/2012 on the file of II ADJ, RR Dist Both Parties Compromised in Lokadalath and the appeal was allowed and disposed by acquitting the appellant